రైతే దేశానికి వెన్నెముక
వ్యవసాయమే భవిత బంగారం

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

• సంపుక : 01
• సంపుక : 01
• తేదీ : 26-07-2026 ఆదివారం
• పేజీలు : 08

# ఆద్విత

వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )





వ్యవసాయ ఆదివేశిశిత | పంటల సమాచారం | వాతావరణ సమాచారం | మార్కెట్ ధరలు | పశుసంవర్ధక ప్రచురు | వ్యాపార ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us :

T MEDIA


# పట్టు పరిశ్రమ విస్తీర్ణాన్ని పెంచాలి

## -జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం:** జిల్లాలో పట్టు పరిశమ విస్తీర్ణాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "నా పట్టు – నా అభిమానం 2.0" జిల్లా స్థాయి భాగస్వామ్యుల సంప్రదింపుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర పట్టు బోర్డు బెంగళూరు మరియు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. జిల్లా కలెక్టర్ పట్టు పరిశ్రమ రైతులతో ఎన్ని ఎకరాలు చేస్తున్నది, ఎంత కాలం చేస్తున్నారు, ఖర్చు, నీటి వినియోగం, రాబడి వివరాలు తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చెప్పినవి ***

- ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 150 ఎకరాల్లో పట్టుపరిశ్రమ ఉందని, ఈ విస్తీర్ణాన్ని 1000 ఎకరాలకు పెంచే లక్ష్యంగా పనిచేయాలన్నారు.
- అధికారులు సమర్థవంతంగా పనిచేసి, రైతులకు పట్టు పరిశ్రమ పై అవగాహన కల్పించి, జిల్లాకు క్లస్టర్ హోదా సాధించాలన్నారు.
- కేంద్ర పట్టు బోర్డు అభివృద్ధి చేసిన ఆధునిక సాంకేతికతలను ప్రతి రైతు తప్పనిసరిగా ఆచరణలోకి తీసుకువచ్చి ఆత్మనిరరత సాధించాలని సూచించారు.
- తెలంగాణలో పట్టు పరిశ్రమ అభివృద్ధిలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.




### లక్ష్యాలు

- ✓ పట్టు పరిశ్రమ విస్తీర్ణం 150 ఎకరాలు నుండి 1000 ఎకరాలకు
- ✓ రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు
- ✓ ఆధునిక సాంకేతికత వినియోగం
- ✓ క్లస్టర్ హోదా సాధన
- ✓ పట్టు పరిశ్రమలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలపడమే ధ్యేయం

# ఎల్‌నినో ఎఫెక్ట్ - పశువులకు మేత కొరత

## - సంతల్లో అమ్ముతున్న రైతులు



**అనంతపురం:** వరుసగా కరవు లేక కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో ఇప్పుడు మూగజీవాల రోదనలు గుండెల్ని పిండేస్తున్నాయి. ఎల్‌నినో తీవ్ర ప్రభావంతో గడ్డిపాచ దొరకక పశువులు బక్కచిక్కిపోతున్నాయి. మేసి కోసం పదుల కిలోమీటర్లు తిరిగినా ఫలితం లేక పాడి రైతులు పశువులను సంతల్లో తెగనమ్ముకుంటున్నారు. కొంత మంది కబేలాలకు తరలిస్తున్నారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత దిగజారకముందే ప్రభుత్వం పశుగ్రాసాన్ని పూర్తి రాయితీపై అందించాలిని కాపరులు కోరుతున్నారు.

**చినుకు రాలకపోవడంతో :**

ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో సూపర్ ఎల్‌నినో పశుగ్రాసంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మేత కొరత పాడి రైతులకు, గొర్రెల కాపర్లకు సమస్యగా మారింది. వరుస కరవులతో వ్యవసాయం కలిసిరాక పశుపోషణ, గొర్రెల పెంపకాన్ని చాలా మంది జీవనాధారంగా మార్చుకున్నారు. ఈసారి ఎక్కడా చినుకు రాలకపోవడంతో జిల్లాలో 10 శాతం విస్తీర్ణంలో కూడా పంటలు సాగవ్వలేదు.దీనికితోడు జూన్‌లో వర్షాలు లేక మైదానాల్లో గడ్డి కూడా మొలవలేదు. ఏటా మే నెలలో బోర్ల కింద రైతులు మొక్కజొన్న, వేరుసెనగ సాగు చేసే వారు.

# రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపనున్న ఎల్‌నినో

: ఎల్‌నినో తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైన విషయం తెలిసిందే. ఈ వర్షాకాలం సీజన్‌లోనే కాకుండా మరికొన్ని నెలలు కూడా రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం చూపే అవకాశం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇన్‌కాయిస్, ఐఎండీ-పుణె సంస్థలు ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన రిపోర్టుల్లో పలు ఆసక్తికర వివరాలను వెల్లడించాయి. సెప్టెంబర్ నెలతో వానాకాలం ముగిసిపోయినా గాని ఎల్‌నినో ప్రభావం వచ్చే ఏడాది మార్చి నెల వరకు ఉంటుందని ఇన్‌కాయిస్ అంచనా వేసింది.

తాజా అంచనాల ప్రకారం అక్టోబర్, డిసెంబర్ మాసాల్లో తీవ్ర ప్రభావం ఉంటుందని వెల్లడైంది.

### తాగు, సాగు నీటికి లోటు :

- ⚠ ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గరిష్ఠ, కనిష్ఠ (ఉదయం, రాత్రి) ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా పెరిగే అవకాశం ఉంది.
- ⚠ కరెంటు వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకోవచ్చు.
- ⚠ సాగు, తాగు నీటికి లోటు ఏర్పడనుంది.
- ⚠ పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం కారణంగా అన్నదాతలకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది.
- ⚠ మరోవైపు రైతు కూలీల ఆదాయమూ తగ్గుతుంది.